క్లుప్తంగా

వైద్య శిబిరానికి స్పందన



స్పోర్ట్స్ థీమ్ పార్కులో వాకర్స్‌కు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డులోని రత్నగిరి స్పోర్ట్స్ థీమ్ పార్కులో నిర్వాహకులు శ్రీసూర్యతేజ ఆస్పత్రి సహకారంతో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 6 గంటలకు డాక్టర్ ఎస్వీ రమణారావు పర్యవేక్షణలో స్థానిక వాకర్స్, క్రీడాకారులు పరిసర ప్రాంతాల ప్రజలకు బీపీ, సుగర్ పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. స్థానిక రత్నగిరి నగర్ పెద్దలు, పార్కు పెద్దలు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొని శిబిరం నిర్వహణకు సహకరించారు.

'ప్రకృతి ఫల'తో రైతులకు మేలు



రైతుకార్డ్ ఆవిష్కరిస్తున్న చంద్రావతి, ప్రతినిధులు

పెందుర్తి : ప్రకృతి ఫల రైతు ఉత్పత్తిదారుల సంఘంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి చంద్రావతి అన్నారు. పినగాడిలోని సంఘం కార్యాలయంలో శనివారం సంఘం 6వ ప్రాతినిధ్య మహాజన సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రకృతి ఫల చేస్తున్న కృషిని అభినందించారు. ముందుగా ప్రకృతి ఫల వ్యవస్థాపకుడు కందర్ప రామకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రైతు బిజినెస్ కార్డ్‌ను ఆవిష్కరించారు. సంఘం చైర్మన్ వెన్నెల పెంటబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి సోని, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

లలితాంబికగా ఉమాదేవి



సింహాచలం: అడవివరంలోని విజినిగిరిపాలెంలో ఉన్న ఉమాచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న శరన్నవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం ఉమాదేవి అమ్మవారు లలితాంబికగా దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్ కృష్ణశర్మ ఈ పూజలు నిర్వహించారు.

కళావిహీనం



సుజాతనగర్ సీ - 2 జోన్ పార్కులోని సచివాలయం చుట్టూ తుప్పలు



కళా విహీనంగా 95వ వార్డు సుజాతనగర్ సీ - 2 జోన్ పార్కు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.40 లక్షలతో అభివృద్ధి చేసిన సుజాతనగర్ సీ - 2 జోన్ పార్కులో పాముల పుట్ట

2019కి ముందు టీడీపీ హయాంలో...: కాలనీల్లో పార్కులంటే పిచ్చి మొక్కలు, తుప్పలు, డొంకలతో నిండిన ఓ ఖాళీ స్థలం.. ఎక్కడో ఒక చోట కాలనీవాసులు ముందుకొచ్చి పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసుకుంటే ఆ పార్కుల్లో పిల్లలకు ఆటవిడుపుతో కూడిన ఆహ్లాదం.. పెద్దలకు సాయంత్రం పూట కాస్త కాలక్షేపం.. అంతకు మించి పార్కుల్లో చూడ్డానికి ఏమీ లేని పరిస్థితి.

2019 తర్వాత వైఎస్సార్‌సీపీ పాలనలో...: జీవీఎంసీ సారథ్యంలో కాలనీల్లోని పార్కులను సమూలంగా ప్రక్షాళన చేశారు. పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. జోన్ – 8 పరిధిలో రూ.కోట్ల నిధులు విడుదల చేసి కాలనీల్లోని పార్కులను అత్యాధునికంగా తీర్చిదిద్దారు. ఈ క్రమంలో ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ఐదేళ్లలో పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను విజయవంతంగా ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో... : పార్కుల కథ మళ్లీ మొదటికే వచ్చింది. రూ.కోట్లు వెచ్చించి అభివృద్ధి చేసిన పార్కులు కళ తప్పాయి. తుప్పలు, డొంకలు, ప్రమాదకర పాముల పుట్టలతో పార్కులు పాడైపోయాయి. రూ.లక్షలు పెట్టి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు ప్రజలకు అక్కరకు రాకుండా పోయాయి. నిర్వహణ లేకపోవడంతో సామగ్రి విరిగిపోయి, తుప్పు పట్టిపోయాయి. ఓపెన్ జిమ్‌లు కాస్త ఓపెన్ బార్లుగా.. అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారాయి.



వైఎస్సార్‌సీపీ హయాంలో రూ.2 కోట్లతో అభివృద్ధి చేసిన సత్యనగర్ పార్కు



సాయినిరంజన్ కాలనీలో రాత్రి సమయంలో మందుబాబులు తాగిన మద్యం సీసాలు

- ఏడాదిగా పార్కుల నిర్వహణను గాలికొదిలేసిన జీవీఎంసీ
- తుప్పలు, డొంకలు, పాముల పుట్టలతో అధ్వానంగా పార్కులు
- ఓపెన్ బార్‌లుగా మారుతున్న ఓపెన్ జిమ్‌లు
- వైఎస్సార్‌సీపీ హయాంలో రూ.కోట్లు వెచ్చించి అభివృద్ధి
- ప్రస్తుతం వాటి ఆలనాపాలనా చూడని కూటమి ప్రభుత్వం, అధికారులు



జీవీఎంసీ 96వ వార్డు సాయినిరంజన్ కాలనీలోని ఓపెన్ జిమ్‌లో విరిగిన సామగ్రి

పెందుర్తి : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జీవీఎంసీ జోన్ – 8 పరిధిలోని పార్కుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేసింది. ఉదాహరణకు జీవీఎంసీ 95వ వార్డు సుజాతనగర్‌లోని సీ – 2 జోన్ పార్కును రూ.40 లక్షల నిధులతో జీవీఎంసీ పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసింది. విద్యుత్ సౌకర్యం కోసం రూ.7 లక్షలు అప్పటి శాసనసభ్యుడు అదీప్‌రాజ్ నిధుల నుంచి వెచ్చించారు. ఈ క్రమంలో పార్కు నిర్వహణ కోసం ఓ భవనాన్ని నిర్మించి దాన్ని వార్డు సచివాలయానికి అద్దెకు ఇచ్చారు. దాంతోపాటు పార్కులో స్కేటింగ్ రింక్‌ను కూడా అద్దె పద్ధతిలో ఇచ్చారు. ప్రారంభంలో సకాలంలో అద్దెలు రావడంతో పార్కు నిర్వాహణకు ఇబ్బంది ఉండేది కాదు. కానీ గత ఏడెనిమిది నెలలుగా సచివాలయం నుంచి ప్రభుత్వం అద్దె ఇవ్వడం లేదు. అదే సమయంలో స్కేటింగ్ కోసం ఏర్పాటు చేసిన రింక్‌కు సైతం సదరు వ్యక్తి అద్దె చెల్లించడం లేదు. ఈ క్రమంలో పార్కు నిర్వహణను జీవీఎంసీ కూడా వదిలేసింది. దీంతో పాముల పుట్టలు, పిచ్చి తుప్పలతో రూ.47 లక్షల ప్రజాధనం వృథాగా మారిపోతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే జోన్ – 8 పరిధిలో పదుల సంఖ్యలో పార్కుల దుస్థితి ఇలాగే ఉంది.



96వ వార్డు సాయిదివ్యకాలనీలో పార్కు దుస్థితి

అన్నీ ఓపెన్ బార్ లే...

మరోవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల ఆరోగ్యం కోసం జోన్ – 8 పరిధిలో అనేక కాలనీల్లో పార్కులు/ఖాళీ స్థలాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. జీవీఎంసీ 97వ వార్డు సత్యానగర్, ఎస్సీ బీసీ కాలనీల్లో రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. సుజాతనగర్ పరిసర ప్రాంతాల్లో నాలుగు పార్కుల్లో మొత్తం రూ.25 లక్షల నిధులు విడుదల చేసి ఓపెన్ జిమ్‌ల సౌకర్యం కల్పించారు. చినముషిడివాడ ఉడాకాలనీలో రూ.5 లక్షలతో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేశారు. షిప్‌యార్డ్ లే అవుట్, మైత్రినగర్, అప్పన్నపాలెం, గోశాల కూడలి, భరత్‌నగర్‌లలో ఒక్కో జిమ్‌కు రూ.5 లక్షల వరకు జీవీఎంసీ కేటాయించింది. పెందుర్తి సాయి నిరంజన్ కాలనీలో రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్ పెట్టారు. రత్నగిరినగర్‌లో స్పోర్ట్స్ థీమ్ పార్కు ఏర్పాటుకు రూ.1.98 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం రత్నగిరినగర్ పార్కులోని జిమ్ సామగ్రి మాత్రమే ప్రజలకు ఉపయోగకరంగా ఉంది. మిగిలిన చోట్ల చాలా వరకు సామగ్రి తుప్పు పట్టడం, విరిగిపోవడంతో ప్రజలు వాటిని ఉపయోగించడం మానేశారు. అయితే ఆకతాయిలకు మాత్రం అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగపడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జీవీఎంసీ అధికారులు స్పందించి పార్కులు, జిమ్‌ల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని కోరుతున్నారు.

పార్కులను పరిశీలిస్తాం..

కొన్ని వార్డుల్లోని పార్కులు, ఓపెన్ జిమ్‌ల నిర్వహణ అంశం మా దృష్టికి వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా వినతులు వస్తున్నాయి. నిర్వహణకు ఇబ్బందులు ఉన్న పార్కులను గుర్తించి అక్కడి కమిటీలతో మాట్లాడుతాం. మా పరిధిలో ఉన్నవి కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన బాధ్యతలు సబంధిత అధికారులకు అప్పగిస్తాం.

– సీహెచ్ శంకరరావు, ఇన్‌చార్జి జోనల్ కమిషనర్, జోన్ – 8

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

పార్కుల నిర్వహణ విషయంలో మాకు ఫిర్యాదులు వస్తున్నాయి. మేం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసిన పార్కుల బాధ్యత ఆయా కమిటీలు చూసుకోవాలి. అయితే నిర్వహణ కోసం నిధుల విషయం మా పరిధిలోని కాదు. సమస్యలున్న పార్కులను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– గాసిబాబు, ఉద్యానశాఖ అధికారి, జీవీఎంసీ

టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గోటివాడ గ్రామీణ పశు వైద్య కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

సబ్బవరం: పాడి రైతులంతా ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని మొగలిపురం, సబ్బవరం గ్రామాల్లో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. 3 నెలలు నిండిన ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలన్నారు. ఈ కార్యక్రమం వచ్చే నెల 15 వరకూ జరుగుతుందన్నారు. అనంతరం గోటివాడ గ్రామీణ పశు వైద్య కేంద్రంలోని రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు కె. ఉషాకుమారి, ఏహెచ్ఏ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నియంత్రణకు పరికరాలుండాలి



మాట్లాడుతున్న సీఐ సతీష్‌కుమార్

పెందుర్తి : అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో నియంత్రించేందుకు పూర్తి స్థాయిలో పరికరాలు సిద్ధంగా ఉండాలని సీఐ కె.వి.సతీష్‌కుమార్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గుర్రంపాలెం ప్రాంతంలోని ఆటోనగర్‌లో ఇన్‌స్టామార్ట్ కేంద్రంలో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో అగ్నిమాపక పరికరాలను వినియోగించే విధానాన్ని పరిశ్రమలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. సురక్షిత మార్గాలు (సేఫ్టీ ఎగ్జిట్స్)ను ఏర్పాటు చేయాలని సూచించారు. పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పలు అంశాలపై అవగాహన కలిగించారు. పరిశ్రమల ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను ఆదుకోవాలని వినతి



కార్పొరేటర్ కన్నాకు వినతిపత్రం అందిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

పెందుర్తి : చిరువ్యాపారుల పట్ల కర్కశంగా వ్యవహరించిన కూటమి ప్రభుత్వం తక్షణమే వారిని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నేత వై.రాంబాబు డిమాండ్ చేశారు. హాకర్స్ జోన్ ఏర్పాటు చేసుకునే వరకు యథావిధిగా వ్యాపారాలు చేసుకోనివ్వకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జీవీఎంసీ 93వ వార్డు ప్రాంతంలోని చిరు వ్యాపారులతో కలిసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చిరు వ్యాపారుల బడ్డీలు, తోపుడు బళ్లను నిర్దాక్షిణ్యంగా కూలదోసిన తర్వాత వారంతా రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు వారీ ఫైనాన్స్ తీసుకుని పెట్టుబడి పెట్టి వ్యాపారం చేసుకుంటున్న వారు ప్రస్తుతం ఉపాధి లేక తీవ్ర అవమానాల పాలవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం కారణంగా దసరా పండగ పూట చిరు వ్యాపారుల కుటుంబాలు పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ రాపర్తి కన్నాకు వినతిపత్రం అందజేశారు. చిరు వ్యాపారుల సంఘం ప్రతినిధులు దామోదరరావు, నాగార్జున, విజయలక్ష్మి, విశాల్, ఈశ్వరావు, నాగరాజు, కుమారి, శరత్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ బండారు క్రిష్ణమ్మ గారి కుమారుడు బండారు శ్రీనివాస రావు, పోతనవలస, కె. కోటపాడు, ఎ.కోడూరు, విశాఖపట్నం వారు భోగట్టా ప్రకారం ప్రకటన.

నా క్లయింటు క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తిని దస్తావేజు నెం. 875/2013, తేది 28.02.2013 తేదీన పెందుర్తి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు ద్వారా క్రయము పొందిన శ్రీ పెంటపల్లి పైడివెంకటరావు, తండ్రి: పైడిరాజు వారి వద్ద నుండి ఆస్తిని కొనుగోలు చేయుటకు సంసిద్ధులై ఉన్నారు. కావున క్రింద తెలిపిన ఆస్తిపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు గాని, తనఖాలు, దార్లు వగైరాలు ఏమైనా ఉన్నచో ఈ క్రింది తెలిపిన అడ్రస్కు 14 (పద్నాలుగు) దినములలోగా లిఖితపూర్వకముగా మాకు తెలియపర్చవలెను. లేని యెడల తదుపరి వచ్చిన అభ్యంతరములు మా క్లయింటును బంధింపజాలవు.

షెడ్యూలు: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్-రిజిస్ట్రార్, సౌభాగ్యరాయపురం గ్రామ పంచాయితీలో సర్వే నెం. 98 లో చేరిన పంచాయితీ వారిచే పిఆర్ నెం. 2/76 గా అప్రూవల్ కాబడిన ఆరోగ్యనగర్ లేఅవుట్‌లో ప్లాట్ నెం. 29 నందు 150 చ॥గజాల విస్తీర్ణం కలిగిన ఖాళీస్థలం. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 28 స్థలం, పడమర: ప్లాట్ నెం. 30 స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం. 26 స్థలం, దక్షిణం: 30 అ॥గుల రోడ్డు, తూర్పు దంబె: 30 అ॥గు, ఉత్తరం దంబె: 45 అ॥గులు.

తేది: 27-09-2025, ప్రదేశం: విశాఖపట్నం

యస్. నానాజీ, M.Sc., LLB; అడ్వకేట్
డో.నెం. 49-48-19, NGGO's కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-16. ఫోన్: 8074046019

ధర్మశ్రీ, బొడ్డేడకు సత్కారం



కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్‌ను సత్కరిస్తున్న శ్రీనివాసరావు

పరవాడ: యలమంచిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్‌లను రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి పైల శ్రీనివాసరావు శనివారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డేపల్లి హేమంత్, పరవాడ వైస్ ఎంపీపీలు బి.నాగేశ్వరావు, బి.అప్పలరాజు, పెదిశెట్టి శేఖర్, వర్రి హరి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న అన్నప్రసాద పథకానికి రూ. లక్ష విరాళం



దాత వెంకట సుబ్బారావుకు బాండ్ అందజేస్తున్న సూపరింటెండెంట్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి విజయవాడకి చెందిన బి.వెంకట సుబ్బారావు అనే దాత లక్ష 11 రూపాయల విరాళాన్ని శనివారం నగదు రూపంలో సింహగిరిపై పీఆర్‌వో కార్యాలయంలోని డొనేషన్ కౌంటరులో అందజేశారు. దేవస్థానం తరఫున దాతకు బాండ్‌ని సూపరింటెండెంట్ సునీల్ అందజేశారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌వో అప్పలనాయుడు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

E.P.No. 258 / 2019 In O.S. No180/2018

Between:
GIDUTHURI VASUDEVA RAO ....D HR.

And:
1.KONETI PRADEEP KUMAR
2.GODAGALA RAGHU .... JDR'S

To
J Dr. 2: GODAGALA RAGHU S/o Ramadas, Hindu, Aged about 57 years, D No.49-35-25, NGGO'S Colony, Akkayyapalem, Visakhapatnam-16

SALE PROCLAMATION

Take notice that the above named DHR has instituted the above EP U/O XX1 Rule 54, 64 to 66 against the JDR-2 for a recovery of sum of Rs.11,50,743/- with interest and costs by auctioning the below mentioned scheduled property by way of public auction in the above court on 13.10.2025 between at 10.30 A.M to 05.00PM as per the terms and conditions of the Honoureable Court

SCHEDULE

JDr.2: GODAGALA RAGHU S/o Ramadas, Flat bearing No.F-2 built in 940 Sq. Ft. (including Car parking 80Sq. Ft), undivided Share of 41 Sq. Yds out of 534 Sq. yds. in Sri Sai Balaji Apartment, bearing House No.12-12-114, in Plot Nos.52 & 61, W-B : 12-12, in S Nos.77, 79, 96 & 95, at Srama Sakthi Nagar, China Mushidivada, Visakhapatnam District, SRO Pendurthi, within the limits of the Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam District is bounded by:

Boundaries of Sri Sai Balaji Residency Apartment House No.12-12-114:
EAST: 30Feet Road, SOUTH: Plot Nos. 53 & 60, WEST: 30Feet Road, NORTH : Plot Nos. 51 & 62.

Boundaries of FLAT No.F-2 in First Floor in Sri Sai Balaji Residency Apartment:
EAST : Corridor, SOUTH: Open Space, WEST:Flat No.F3, NORTH : Open Space

EP : Rs.11,50,743/-
DHR Value of the Property: Rs.16,00,000/-
Amin Value: Rs.20,00,000/-

ADAPA VENKATESWARA RAO, ADVOCATE,
D No. 44-45-35, Narendra Nagar, Visakhapatnam.
VISAKHAPATNAM-16
DT. 28.09.2025

పాడి రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

పరవాడ: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని పాడి రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని పరవాడ పశు సంవర్ధకశాఖ ఏడీ రామకృష్ణ కీర్తి పిలుపునిచ్చారు. పశు సంవర్ధక శాఖ, వెలుగు శాఖ సంయుక్తంగా శనివారం పరవాడలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్క పాడి పశువు కలిగిన పాడి రైతుకు అదనంగా మరో పాడి పశువు కొనుగోలుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. దీని ద్వారా రైతు ఆదాయం మరింత పెరుగుతుందన్నారు. రైతులు తమ పశువులకు బీమా చేయించుకోవాలని సూచించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు పథకం వల్ల రైతులు రూ.1.60 లక్షల వరకు అతి తక్కువ వడ్డీతో ఎలాంటి భరోసా లేకుండా రుణం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వాడచీపురుపల్లి, లంకెలపాలెం పశు సంవర్ధక శాఖ అధికారులు సురేష్‌కుమార్, అనూష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పని గంటల పెంపు తగదు

పరవాడ: పెంచిన పని గంటల విధానాన్ని తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని ఐద్వా మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మన్యాల బంగారమ్మ, తుంపాల అన్నపూర్ణ డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక టిడ్కో కాలనీలో పెంచిన పని గంటల విధానానికి నిరసనగా శనివారం ఆందోళన నిర్వహించారు. షాపింగ్ మాల్స్, బ్రాండిక్స్, ఎస్సీ జెడ్ పరిశ్రమల్లో పని చేస్తున్న మహిళా కార్మికులు ఏ విధంగా పని చేస్తారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీత, మంగమ్మ, లక్ష్మి, కనకమహాలక్ష్మి, సరోజిని, ఈశ్వరమ్మ, బేగం, సునీత పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత



మృతుని కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఆటో యూనియన్ ప్రతినిధులు

పరవాడ: స్థానిక పైడిమాంబ ఆటో యూనియన్ సభ్యుడు పువ్వుకోడు రవీంద్ర హరిప్రసాద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆటో యూనియన్ సభ్యులు ముందుకు వచ్చి తమ యూనియన్ సభ్యుల నుంచి సేకరించిన రూ.25 వేల ఆర్థిక సాయాన్ని మృతుని పెద్దకర్మ రోజైన శనివారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే రైస్ బ్యాగు కూడా అందజేసి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు



పెందుర్తి : స్థానిక వెంకటాద్రిపై శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే సుప్రభాత సేవ, ఆరాధన అనంతరం బాలభోగం నివేదించారు. అనంతరం తోమాల సేవ జరిపారు. సహస్ర నామార్చన, రాజభోగం నివేదన అనంతరం సర్వ దర్శనాలు కల్పించారు. వెంకన్న సన్నిధిలో భక్తులు తులాభారం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల కోసం వెంకటాద్రి దిగువ నుంచి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.